నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 23 మార్చి 2024 | పేజీలు 10






## తెప్పపై శ్రీదేవి భూదేవి సమేత
# శ్రీ మలయప్పస్వామి వారి విహారం

తిరుమల మేజర్ న్యూస్... తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై విహరించారు .ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. స్వామి, అమ్మవార్లు ముమ్మార్లు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, వేదపండి తుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పుంగనూరు
# రామ"చంద్రుడు"ఎవరో...!

**ఆసక్తి రేపుతున్న పుంగనూరు ఎన్నికలు.**

**ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ**



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గం నుంచి శాసన సభ అభ్యర్థులుగా మూడు ప్రధాన నుంచి ముగ్గురు రామచంద్రులే పోటీలో ఉండటం విశేషం.వై.కా.పా తరపున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తెలుగు దేశం తరపున చల్లా రామచంద్రారెడ్డి,భారత చైతన్య యువజన పార్టి తరపున ఆ పార్టి వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఎన్నికల బరిలో ఉన్నారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పదవ సారి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా,చల్లా రామచంద్రారెడ్డి ,బోడే రామచంద్ర యాదవ్ పోటీ చేయడం ఇది రెండవ సారి.పుంగనూరు నియోజక వర్గం లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టి,పార్టి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు .దీంతో నియోజక వర్గం లోని అన్ని మండలాలలో జడ్పిటిసిలు,ఎం.పి.పిలు,సింగిల్‌విండో అధ్యక్షులు,ఎం.పి.టి.సిలు ,సర్పంచులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్లు,వివిధ ప్రజా ప్రతినిధులు,పార్టి నాయకులు ప్రచారం జోరుగా సాగుతుంది.

3లో..

## ఎమ్మెల్యే మాయలో పడి మోసపోయాం..



5లో..

## పాడి రైతుల కష్టాలు-పట్టించుకునేదెవరు..?



4లో..

## మాద్యక ద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్



5లో..

# వాహన ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

**పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల ఉండాలి... కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :**వివిధ ఫారాలు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ ఉన్నవాటిని ఈ నెల మార్చి 26 నాటికి పూర్తి కావాలని, సువిధ, ఎన్ కోర్ యాప్ ల వినియోగం, సీజర్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాల యం సిఈఓ కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రానున్న సాధారణ ఎన్నికలు 2024 సన్నద్ధతకు సంబందించిన పలు అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శుక్రవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించి సూచించగా, తిరుపతి కలెక్టరేట్ నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు.

మిగతా 2లో

## ప్రకటనలకు
# ఎం.సి.ఎం.సి అనుమతులు తప్పనిసరి

**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్**
2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎం సి ఎం సి అనుమతి తప్పనిసరి అని, జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు ఎంసిఎంసి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి చైర్మన్ గా, ఏఆర్ఓ గా డిఆర్ఓ బి. పుల్లయ్య, సభ్యులుగా సోషల్ మీడియా ఎక్స్పర్ట్ నాగేశ్వరరావు, ఏఈఐఈ, సెంట్రల్ గవర్నమెంట్ ఐ అండ్ బి మినిస్ట్రీ అఫిసియల్ బి.కె.సుధాకర్, ఎన్ఐసి డిఐఓ, మీడియా తరపున ప్రతినిధులుగా సి.ప్రభాకరరావు, హన్స్ ఇండియా రిపోర్టర్, శ్రీనివాసమూర్తి, స్టాఫ్ రిపోర్టర్, విశాలాంధ్ర, మెంబర్ సెక్రెటరీగా బి. పద్మజ, డి ఐ పి ఆర్ ఓ లు వ్యవహరిస్తారని తెలిపారు.

మిగతా 2లో



**చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా**
## దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావును నియమిస్తూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకటించారు.

మిగతా 8లో



## సీఎం జగనన్న పాలనకు ఫిదా

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

వివరాలు 4 లో

## రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం)
6.22 ( శనివారం )
సహారీ ( ఉదయం)
4.52 (ఆదివారం )

## మేరుగ వారసుల ఇంటింట ప్రచారం



మురళీధర్‌కు హారతి ఇస్తున్న మహిళలు

**గూడూరు, మేజర్‌న్యూస్..**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మేరుగ మురళీధర్ తనయులు ఇంటింట ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణ పరిధిలోని ఒకటి, రెండవ వార్డుల్లో ప్రచారం చేపట్టిన డాక్టర్ మేరుగ రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్‌లకు అడుగడుగునా నీరాజనం పలికారు. పట్టణ అధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు ఆద్వర్యంలో మేరుగ తనయులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రధానం విద్య, వైద్యంలో తీసుకొచ్చిన సంస్కంణలను వివరించారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో వ్యవహరించినట్లు పేర్కొన్నారు. వీరివెంట పట్టణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భవతుల్లో రక్తహీనత నివారణ



మాట్లాడుతున్న వైద్యాధికారి డా.ప్రసన్నరాణి

**గూడూరు, మేజర్‌న్యూస్...**గర్భవతుల్లో రక్తహీనత నివారణతో ఆరోగ్యకరమైన చిన్నారులు జననాలు సాధ్యమౌతుందని వల్లిపేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నరాణి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం వల్లిపేడు పిహెచ్‌సి పరిధిలోని వల్లిపేడు 2 అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారపు జాగ్రత్తలు, ఆరోగ్య పరీక్షలు, అంగన్‌వాడి కేంద్రాల్లో అందిస్తున్న పౌష్కాహారంపై వివరించారు. ఆకు కూరలు, పాలు, గుడ్లు విధిగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఆదినారాయణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికా హారాన్ని అందరూ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్లు పరమేశ్వరి, వాణి, మస్తానమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి బి శశి, హెల్త్ సూపర్‌వైజర్ భువనేశ్వరి, ఆశా వర్కర్లు కస్తూరమ్మ,ధనమ్మ, లక్ష్మీదేవి, అంగన్‌వాడి హెల్పర్ నాగమ్మ గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్...**తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.నారాయణవనం మండలం నుండి ప్రారంబించి ఆయా మండలాలలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలతో విస్తృత సమావేశాలు నిర్వహించారు.పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్రంలో నాయకులు కార్యకర్తలు జగన్ వెంటే నడుస్తారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి పాల నకు పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికల సమరంలో పేదో డికి సంక్షేమ కవచం గా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవా లనీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుపై నిప్పులు చెరుగుతూ చంద్రబాబు హయాంలో ఎండిపోయిన జలాశయాలు, జగన్ పాలనలో కలకల్లాడు తు న్నాయన్నారు.అలాగే మరొకసారి తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అయా మండల పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీయూలో ప్రపంచ జల దినోత్సవం



మాట్లాడుతున్న యస్వీయూ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.రామ మూరి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీన ప్రపంచ జల దినోత్సవాన్ని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భూగర్భశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసి యేషన్, తిరు పతి విభాగంతో కలసి ప్రపంచ జల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్వీయూ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.రామ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నీటి లభ్యత, నీటి వాడకం, నీటి కొరకత వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనల సారా ంశం వివరించారు. రాబోయే రోజుల్లో నీటి సంక్షో భం ఎంత దారుణంగా వుండబోతుంది తెలిపి, ప్రతి పౌరుడు ఎదుర్కోబోవు నీటి సవాళ్ళను తెలియజే శారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసి రామకృష్ణారెడ్డి, పాండిచ్చేరి విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శివమూర్తి రెడ్డి, విశ్రాంత ఆచార్యులు టి. వి. కృష్ణారెడ్డి జియాలజీ విభాగాధిపతి ఆచార్య సురేష్ , పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ రాజ్యాంగ వ్యతిరేకం



ర్యాలీ నిర్వహిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్...**ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్, తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ లతో కలిసి విజయవాడ నగరం లో సేవ్ డెమోక్రసీ – అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ నిరసిస్తూ జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భముగా మాట్లాడుతూ మన దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయ పార్టీ అవినీతి లేని పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమితో బిజెపి ఓటమి భయంతో అరవింద్ కేజ్రీవాల్ ని అరెస్టు చేయడం జరిగింది .రాబోయే లోక్సభ ఎన్నికల కి బయపడి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేయడం జరిగిందని తెలియ జేశారు.అరెస్ట్ రాజ్యాంగం వ్యతిరేకమని, గత రెండు సంవత్సరా ల నుండి ఒక్క రూపాయి అవినీతి ని కూడా కనిపెట్టలేకపోయిన ఈ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ లు చేసి బయపెట్టాలని చూస్తుందని తెలిపారు.అవినీతి కి గుడ్ బై చెప్పడానికి ఏర్పాటు అయిన మా పార్టీ కి అవినీతి మరకలు అంటించే ప్రయత్నం మన ప్రధాని మోడీ గారు చేస్తున్నారు.రాజ్యాంగమే మాకు రక్ష అని బి. జె .పి. బెదిరింపులు కు భయపడేది లేదు అని తొందర్లోనే కోర్టు లో న్యాయంజరుగుతుందని, కేజ్రీవాల్ బయటకు వస్తారని,బీజేపీ అన్యాయపు ఆలోచనలు ప్రజలకు తెలుస్తాయి అని తెలిపారు.రాబోయేఎలక్షన్ఇండియా కూటమి తో కలసి బి జె పి ప్రభుత్వం ను ఓడించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారని, కేజ్రీవాల్ మీద జరుగుతున్న నిందలు ప్రజలు గమనిస్తున్నారు అని తెలిపారు

## మొదటిపేజీతరువాయి....

## పుంగనూరు రామ"చంద్రుడు"ఎవరో...!

నియోజక వర్గంలోని అన్ని మండలాలలో వై.కా.పా శ్రేణులు దూసుకుపోతుండగా, తె.దే.పా అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఒక్కరే ప్రచారం చేస్తున్నారు.ఆయన సొంత మండలం రొంపిచెర్ల కావడం తో ఆ పార్టి ప్రజా ప్రతిని ధులు,అక్కడ కొంచెం ఎక్కువ జన సంచారం కనిపి స్తున్నారు.ఇక భారత చైతన్య యువజన పార్టి అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారం కూడా మొదలు పెట్టలేదు. ఇలా చూసుకుంటూ పోతే వై.కా.పా ప్రచారంలో ముందంజలో ఉందని చెప్పాలి.చూద్దాం పుంగనూరు ప్రజలు ఏ రామచంద్రుడికి పట్టం కడుతారో ! ఆంధ్రప్రదేశ్ మొత్తం పుంగనూరు వైపు చూస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు.

## వాహన ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ వివిధ రకాల పెండింగ్ ఫారాల క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్లను ఈ నెల మార్చి 26 నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రచారం కొరకు వాడే వాహనాలు, ర్యాలీలు పర్మిషన్ కొరకు అనుమతుల కొరకు సంబంధిత రాజకీయ పార్టీలు, రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి అందిన వాటిని ఎన్కోర్ పర్మిషన్లు సకాలంలో చేయాలని అన్నారు. కమాండ్ కంట్రోల్ రూం లు ఏర్పాటు ఉండాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో శాంతి భద్రతలు పర్యవేక్షణ, సీజర్ ఆఫ్ క్యాష్, లిక్కర్, డ్రగ్స్ తదితరాలపై చెక్ పోస్టులు, స్టాటిక్ సర్వైవలెన్స్ టీంలు, సంబంధిత ఫ్లయింగ్ స్క్వాడ్ లు మరింత చైతన్యవంతంగా పని చేయాలని సూచించారు.విసి అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ సిఈఓ సూచించిన అంశాలపై దృష్టి పెట్టి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా చూడాలని ఆదేశించారు. యంగ్ ఓటర్ల నమోదు ఫారం6 చేయాల్సి ఉంటుందని తెలిపారు. సి – విజిల్, కంట్రోల్ రూం మరియు సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలనీ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు డిఆర్ఓ పెంచల కిషోర్, వివిధ నోడల్ అధికారులు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఎన్నికల డి.టి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనలకు ఎం.సి.ఎం.సి అనుమతులు తప్పనిసరి

ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ప్రైవేట్ ఎం ఎఫ్ లులలో ప్రసారాల కొరకు ఎన్నికల కోడ్ అమలు రోజు నుండి, ప్రింట్ మీడియాలో ప్రకటనల కొరకు పోలింగ్ ముందు రోజులు, పోలింగ్ రోజున ప్రకటనల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రసార అనుమతుల కొరకు వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్ లను ఎన్నికల నిబంధనల మేరకు ఉన్నవి లేనివి పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రీ సర్టిఫికేషన్ కొరకు వచ్చే దరఖాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఎంసిఎంసి అనుమతులు లేకుండా ప్రసారం చేసే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

శాంతిపురం మేజర్ న్యూస్...మేకల కోసం మాను ఎక్కి మేతకోయడానికి వెళ్లి విద్యుత్ అఘాతంతో మృతి చెందిన యువకుడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. రాళ్ళబుదు గురు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శాంతిపురం మండలం మొరసన పల్లి పంచాయతీ చెందిన బురడసిద్ధన పల్లి నివాసి మురుగేష్ కుమారుడు రాజశేఖర్ (17) మదనపల్లిలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. సెలవులలో తన స్వగ్రామానికి వచ్చిన రాజశేఖర్ శుక్రవారం తమ మేకల కోసం ఇంటి సమీపంలోని చెట్టు ఎక్కి మేత కోస్తుండగా అనుకోకుండా హై టెన్షన్ 33 కెవి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. దీంతో రాజశేఖర్ కుటుంబంలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



మృతిచెందిన రాజశేఖర్

# విజయ్ శ్రీ విజయమే మా లక్ష్యం : వేలూరు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీజేపీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ విజయమే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళి కృష్ణా రెడ్డి అన్నారు. మండలంలోని రోసనూరు గ్రామ పంచాయతీ నందు స్థానిక నాయకులు సత్యం రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటిటా ప్రచార కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూ రుపేట నియోజ కవర్గంలో టీడీపి బీజేపీ జనసేన అభ్యర్థి నెలవల విజయ్‌శ్రీని అధ్యధిక మెజా రిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ పంచాయతీ ప్రజలు కృషి చేయాలని వారు తెలిపారు.రాష్ట్రములో యువత,మహిళలు, నిరుద్యోగ యువత, రైతులు, వృద్ధులు, బాగుపడాలి అంటే తెలు గుదేశం పార్టీ అధికారంలోకి రావాలని వారు పేర్కొ న్నారు.ఎన్నికలకు ఎంతో సమయం లేదని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ముద్రించి విజయ్‌శ్రీని గెలిపించాలని వారు పంచాయతి ప్రజలకు వివరించారు.గ్రామంలో ఉన్న యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణి చేశారు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్,రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యని ర్వాహ కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్ నాయకులు పేరం మధు నాయుడు,దామెర ప్రసాద్ నాయుడు,నూతలపాటి ప్రసాద్ నాయుడు,మల్లి రెడ్డి, వేలూరు రమణయ్య, తాళ్ల యుగంధర్, కె వి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మహిళల ఆత్మీయ సమావేశం



ఇంటిటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలం చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్ మోహన్ సతీమణి ప్రతిమ చిత్తూరు మండలం ఆనగల్లు, గువ్వకళ్ళు బీఎన్ఆర్ పేట గ్రామపంచాయతీలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మహిళలకు తెలియజేయ చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రతి కుటుంబంలో మహిళలు చదువుకున్నటువంటి ఎంతమంది ఉన్నా ప్రతి ఒక్కరికి వారి చదువుల కోసం నిధులు కేటాయించడం, ప్రతి గృహానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, అదేవిధంగా మహిళలకు జిల్లాలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. పింఛన్ వయోవృద్ధులకు 4వేలు రూపాయలు నెలకు ఇస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను సైకిల్ గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌కు, ఎంపీ అభ్యర్థి దుగ్గిమల్ల ప్రసాదరావుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జాన్మోహన్ సతీమణి ప్రతిమ. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, చిత్తూరు రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు రేవతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి అను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, రవి, కరుణ, పెరుమాళ్, విజయకుమార్, పెద్దబ్బనాయుడు, రవి నాయుడు, గణేష్, దినకర్, సురేష్, కందస్వామి, మూర్తి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవారి సేవలో
## మాజీ టీమ్ ఇండియా క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కర్



శ్రీవారిని దర్శించుకున్న దిలీప్‌వెంగ్‌సర్కర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ టీమ్ ఇండియా క్రికెటర్ దిలీప్ వెంగ్సర్కార్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి శ్రీ వేంకటేశ్వరునికి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అదిలారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధగుంట వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వరస్వామి శుక్రవారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అవినీతి ప్రభుత్వాన్ని వెంటనే సాగనంపాలని
# కుప్పం ముస్లింలందరూ కోరుకుంటున్నారు

### కుప్పం నియోజకవర్గ పరిశీలకులు..గాజుల ఖాదర్ బాషా



మాట్లాడుతున్న గాజుల ఖాదర్‌బాషా

**కుప్పం,మేజర్ న్యూస్:** నూలుకుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు బాదుషా ఆధ్వర్యంలో చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని పెద్ద ఎత్తున ముస్లింల ప్రార్థనలు చేసారు. ఈ ప్రార్థనలో నియోజకవర్గ ఇన్చార్జి మునిరత్న, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ మైనార్టీ సీనియర్ నాయకులు సర్దార్ అన్సర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ.. కుప్పంలో వైసిపి నాయకులే జగన్ రెడ్డి ముస్లింలకు ఎలాంటి న్యాయం చేయలేదని వారి నాయకుల ద్వారానే పలు చోట్ల చెప్పుకుంటున్నారని తెలిపారు. కుప్పం విషయంలో చంద్రబాబు నాయుడు గారి వల్లనే ముస్లింలకు మసీదులకు లక్షలాది రూపాయల నిధులు ఖబరస్థాన ప్రహరీ గోడలకు నిధులు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ముస్లింలకు సబ్సిడీ రుణాలు కుప్పంలో ఎంతో మంది పెళ్లి కుమార్తెల వివాహాల కొరకు 50 వేల రూపాయలు మసీదు మరమ్మతులకు రంజాన్ నెలలో ప్రత్యేక నిధులు రంజాన్ తోఫా ఇమామ్ మోజోన్ల వేతనాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదే అన్నారు. జగన్ రెడ్డి ఏమి చేయలేదని వైసీపీ నాయకుల నోటి నుండి వినిపిస్తున్న మాట అని తెలిపారు. ముస్లింల కోసం ముస్లింల పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించిన నారా చంద్రబాబు నాయుడుకి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉమర్ ఫిరోజ్ హబీబ్ ఇస్మాయిల్ ఉమర్ షబ్బీర్ అలీ శాంతిపురం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంస్కృతి వర్సిటీలో అధ్యాపకుల నియామకానికి స్పెషల్ డ్రైవ్



అధ్యాపకుల నియామక దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...** జాతీయ సంస్కృత విద్యాలయం మోడల్ కెరియర్ సెంటర్లో అరుణాచల్ ప్రదేశ్ లోని వివేకానంద కేంద్ర పాఠశాలల్లో సంస్కృత అధ్యాపకులకు నియామకానికి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణ మూర్తిహాజరై విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థులకు అధ్యాపనంతో పాటుగా వారి ఉద్యోగం-ఉపాధి విషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటుందని, దీనిలో భాగంగానే మోడల్ కెరీర్ సెంటర్ ద్వారా అరుణాచల్ ప్రదేశ్ లో ఉన్న వివేకానంద కేంద్ర పాఠశాలల్లో సంస్కృత అధ్యాపకులకు టీజీటీకి ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. సంస్కృత భాష అధ్యాపనానికి చదువుకున్న వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె.రమాశ్రీ మాట్లాడుతూ ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ ద్వారా 8 అధ్యాపకుల పోస్టులకు విశ్వవిద్యాలయం ద్వారా వివేకానంద కేంద్ర పాఠశాలలకు పంపమన్నారు. మోడల్ కెరియర్ సెంటర్ కోఆర్డినేటర్ డా.జె.బి చక్రవర్తి మాట్లాడుతూ ఈ మోడల్ కెరీర్ సెంటర్ అనేది సంస్కృత ఫీల్డ్లో విభిన్న రంగాలలో ఏవైతే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో ఆ ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు డైరెక్టుగా విశ్వవిద్యాలయం ద్వారానే క్యాంపస్ సెలక్షన్ చేస్తూ ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణాచల్ ప్రదేశ్ లోని వివేకానంద కేంద్ర పాఠశాల ప్రిన్సిపల్ కె.జయసర్కార్, హెచ్.ఆర్ డిపార్ట్మెంట్ అనిమేశ్, వివేకానంద కేంద్ర విద్యాలయం ముఖ్యులు ఎం మారుతి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 50 పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్‌గా చిన్నారావు



**మంగళం మేజర్ న్యూస్...** తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా చిన్నారావు (సిద్దయ్య) ను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్గా నియమించినందుకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కి, కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్ర రాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మీడియా సెల్ చైర్మన్ తులసి రెడ్డికి, ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నాను అన్నారు. అలాగే జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

## దొంగ ఓట్లు కేసు దర్యాప్తు వేగవంతం చేయాలి
### ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



కమిషనర్‌ను కలిసిన అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గంలో నమోదైన దొంగ ఓట్ల వ్యవహారంపై విచారణ వేగవంతం చేయాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ను ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలో జరిగిన దొంగకు ఓట్ల వ్యవహారం కేసును దర్యాప్తు చేసి దొంగ ఓట్లకు పాల్పడిన అసలు సూత్రధారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దొంగ ఓట్ల వ్యవహారంకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిపేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి దొంగ ఓట్ల వ్యవహారంలో దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలోనే పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

### మహిళలు ఓటు హక్కుపై
## అవగాహన కలిగి ఉండాలి
### నగర కమిషనర్ అరుణ

**చిత్తూరు కార్పోరేషన్, మేజర్ న్యూస్.** మహిళలు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అధికారులు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అదికారి, ఆర్వో ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వార్డు స్థాయిలో మహిళల చేత ఓటు హక్కుపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జానకారపల్లి, గాయత్రి నగర్, మాపాక్షి వార్డు సచివాలయాల పరిధిలో శుక్రవారం మహిళలతో రంగోలి, అవగాహన ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ముఖ్యంగా మహిళలంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా నిర్వహిస్తాం : కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావలని పటిష్టంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ రాష్ట్ర చీఫ్ ఎలాక్టోరల్ అధికారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నుంచి విజయవాడలో గల ప్రధాన ఎన్నికల అధికారి తో మాట్లాడుతూ 6,7 అండ్ 8 అల్ ఫార్మ్స్ క్లెయిమ్స్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేస్తామని 2024 సార్వత్రిక ఎన్నికలు సన్నద్ధతకు సంబందించిన పలు అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల సకాలంలో పరిశీలించుకొని పరిస్కారం చేయాలన్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాల నిర్వహణకు పర్మిషన్లు కొరకు సంబంధిత ఆర్ ఓ లకు అందజేసిన దరఖాస్తుల ను పరిశీలించి వారికి వెంటనే పర్మిషన్ల్ మంజూరు చేయాలన్నారు. జిల్లా కేంద్రాలలో పాటుగా నియోజకవర్గాల కేంద్రాల లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆర్ ఓ లను సూచించారు. ఎన్నికల షెడ్యూల్ రావడం జరిగిందని, జిల్లా ల సరిహద్దు లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి టిమ్స్ క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయం లో ప్రతిదీ వీడియో కవరేజ్ చేయించాలన్నారు. పి ఓ లు, ఏ పి ఓ లకు రెండో విడత శిక్షణ కార్యక్రమాలు సందర్భంగా ఈ వి యం ల ద్వారా ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న ఏపీ మంత్రులు



శ్రీవారిని దర్శించుకున్న ఏపీ మంత్రులు

**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రులు దర్శించుకున్నారు. శుక్రవారం శ్రీ వేంకటేశ్వరునికి నిర్వహించే అభిషేక సేవలో ఏపీ మంత్రులు దాడి శెట్టి రాజ, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణలు కుటుంబ సభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అదిలారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## దాతృత్వాన్ని చాటుకున్న "గ్రీన్ ఫౌండేషన్"

### 20 వేలు చెక్కు అందించిన చైర్మన్ ఎస్కె జలీల్ అహ్మద్



చెక్‌ను అందచేస్తున్న దృశ్యం

**కోట, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఆపన్న హస్తం అందించే గ్రీన్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్కె జలీల్ అహ్మద్ మరొకసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కోట పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ ఎస్కే మస్తాన్ భార్య ఎస్.కె జరీన్ గర్భసంచి వ్యాధితో బొల్లినేని హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. శుక్రవారం అత్యవసర చికిత్స నిమిత్తం బాధితులు గ్రీన్ ఫౌండేషన్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన చైర్మన్ జలీల్ అహ్మద్ 20 వేల రూపాయల చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫౌండేషన్ సభ్యులు ఎంపీటీసీ షేక్ శంషుద్దీన్, నాయబ్ రసూల్, నౌషద్ ,బాబు ,ఎస్కే మస్తాన్, పాల్గొన్నారు.

**ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శిం చుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్న పాలనకు ఫిదా

**చంద్రగిరి నియోజకవర్గంలో.. టీడీపీ, జనసేన పార్టీల నుంచి వైఎస్ఆర్సీపీలోకి వలసలు**
**వెంకట రామాపురం పంచాయతీలో టీడీపీకి చెందిన 45 కుటుంబాలు**
**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం.. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా**



మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సీఎం జగనన్న పాలనకు చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫిదా అయ్యారు. సంక్షేమ పథకాల అమలు, పట్టణాలతో పోటీ పడేలా పల్లెల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులయ్యారు. వెంకట రామాపురం పంచాయతీ మొహంతి వారి పల్లిలో ఉన్న టీడీపీకి చెందిన 45 కుటుంబాలు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భరోసా కల్పించారు. మీ భవిష్యత్తుకు నా భరోసా అంటూ హామీ ఇచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్తు నాయకుడు, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. కరోనా సమయంలో నా ప్రజలు, నా కుటుంబంగా భావించి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజాసేవ చేశారని గుర్తు చేశారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పరితపించారని తెలియజేశారు. ప్రజలకు అవసమైన నిత్యావసర సరుకులు కోడిగుడ్లు, కూరగాయలు, పండ్లు తదితరాలు అందజేశారని తెలిపారు. అంతే కాకుండా కరోనా ను సమర్థవంతంగా ఎదుర్కొనేలా మెడిసిన్స్ అందజేశారు. ఆనందయ్య మందును స్వయంగా తయారు చేయించి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించారన్నారు. ఇంత చేసిన మా ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఆర్సీ పురం మండలం.. వెంకట రామాపురం పంచాయతీ మొహంతి వారి పల్లిలో 45 కుటుంబాలు ఉన్నాయి. అన్ని కుటుంబాలు ఏకంగా వైఎస్ఆర్సీపీ లో చేరారు. ఇప్పటి వరకు టీడీపీ మద్దతుగా ఉన్న ఆ కుటుంబాలు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరే కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టిబాబు, జనార్ధన్, మని, వెంకటేష్,రాజేష్,గోపి,మాధవయ్య,సుందరం,మురళి, సుబ్బయ్య, ప్రతాప్, అయ్యప్ప, వెంకటయ్య, బాబు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి, భాను కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ కుప్పం భాస్కర్ యాదవ్, రావిళ్ల వారి పల్లి పంచాయతీ కన్వీనర్ వెంకటేష్ నాయుడు, మార్కెట్ వైస్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జ్యోతి, పులిగుంట కమిటీ ఛైర్మెన్ మహిధర రెడ్డి, జానకి రామ్, పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీ విజిల్"ఏసి అడ్డుకుందాం




**చౌడేపల్లి,మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనది.ఐదేళ్ళకు ఒకసారి నిర్వహించే ఎన్నికల్లో అక్రమాలు,ప్రలోభాలను కట్టడి చేయడం ఎలక్షన్ కమీషన్‌కు కత్తిమీది సాము లాంటిది.దీంతో నిబంధనలు సక్రమంగా అమలుకు ప్రజల భాగస్వామ్యం తీసుకుంటుంది.అందులో భాగంగానే గత ఎన్నికల సమయం లో సీ.విజిల్ ఆప్ ను అందుబాటులోకి తెచ్చింది.ఎన్నికల్లో జరిగే ఎలాంటి ఉల్లంగననైనా దీనిద్వారాపిర్యాదు చేస్తే వంద నిమిషాలలో చర్యలకు ఉపక్రమిస్తారు.ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్నవారు ప్లే స్టోర్ లో సీ విజిల్ ఆప్ ను డౌన్ లోడ్ చేసుకొని,అందులో తమ వివరాలు పొందుపరచి పూర్తైన తర్వాత లోకేషన్ ఆన్ చేసి,ఫోటో ,విడియో,ఆడియో యాప్ లో అప్ లోడ్ చేసి సదరు పిర్యా దు దేనికి సంబంధించినదో తెలియపరచాలి .ఎన్నికల నియమ నిబం దనల ప్రకారం పిర్యాదు దారుడి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం,మత్తు పదార్ధాలు,డబ్బు,ఇతర వస్తు సామాగ్రి పంపిణీ,ఓటర్లు తరలింపు, అనుమతి లేకుండా వాహనాలు వినియోగం,గడువు ముగిసిన తర్వాత ప్రచారం,ఓటర్ల ను భౌతికంగా,మానసికంగా భయపెట్టడం తదితరుల పై పిర్యాదు చేయవచ్చును.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపత్యం లో ఎన్నికలప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుంది. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ (ఎం.సీ.సీ) బృందాలు రంగం లోకి దిగుతా యి. ఎక్కడైనా,ఎవరైనా నియమావళి అతిక్రమిస్తుంటే ఈ సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయవచ్చును.సదరు పిర్యాదులను జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయిలో ప్రతిరోజు సమీక్షిస్తారు.దేశ వ్యాప్తంగా ఎక్కడి నుండైనా పిర్యాదు చేయవచ్చును.ఈ సీ విజిల్ ఆప్ లో ప్రాంతీయ భాషలు కూడా ఉపలబ్ధంగా ఉంటాయి.పిర్యాదు చేయడం తో పాటుకు గా ధరఖాస్తుకు సంబందిత విజ్ఞప్తులను కూడా ఇవ్వాలి.అప్ లోడ్ చేసిన పిర్యాదు పై వంద నిమిషాలలో చర్యలు ఉంటాయి.మొదటి ఐదు నిమిషాలలో జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందిస్తారు.తర్వాత పదిహేను నిమిషాలలో తనిఖీ బృదం సంబందిత ప్రాంతానికి చేరుకుంటుంది.అనంతరం ముప్పై నిమిషాలలో పిర్యాదు పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.యాబై నిమిషాలలో రిటర్నింగ్ అధికారి పిర్యాదును పరిష్కారం చేస్తారు. మొత్తానికి ప్రజల చేతిలో పాసుపతాస్త్రం తరహా లో ప్రజలకు సీ విజిల్ ఆప్ ను కేంద్ర ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చినది. ప్రజలు సదరు ఆప్ ను సద్వినియోగ పరచుకొని,రాజ్యాంగ విలువలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి : రిటర్నింగ్ ఆఫీసర్ అదితిసింగ్



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో ప్రత్యేక ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని తిరుపతి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో తిరుపతి పరిధిలోని ఖాదీ కాలనీ, హౌసింగ్ కాలనీ, అన్నారావు సర్కిల్, ఎన్జీవో కాలనీలోని పోలింగ్ కేంద్రాలను తిరుపతి ఎన్నికల అధికారి అదితి సింగ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై అధికారులకు తగుచూచనలు చేశారు. పోలింగ్ జరిగే కేంద్రంలో స్విచ్ బోర్డులు, లైటింగ్ ఫ్యాన్లు, తగినన్ని బెంచీలు కుర్చీలు, వంటి వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఓటర్ల కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఇలాంటి సమస్యలున్న వెంటనే తెలియజేసి సమస్యను సరిచూసుకోవాలన్నారు. అలాగే పలు ప్రాంతాలలో ఇంటి వద్ద ఉన్న ప్రజలను ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఉప కమిషనర్ అమరయ్య, సెక్టొరల్ ఆఫీసర్ మదుసుధన్ రెడ్డి, బిల్వోలు, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతుల కష్టాలు-పట్టించుకునేదెవరు..?





వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :పాడి రైతులతో ఆటలు వద్దు,అని కలత్తూరుకు చెందిన పాడి రైతులు తెలిపారు.కాలం చెల్లిన మెషిన్ లు,10 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మెషిన్లతో పాడి రైతులకు రావాల్సిన వెన్న శాతం గుర్తించడం లో విఫలం అవుతున్న మెషిన్‌లు మోరాయి స్తున్న, పట్టించుకునే వారు లేరన్నా రు. పాడి రైతుకు రావలాసిన గిట్టుబాటు ధర లో సుమారుగా 2నుంచి 3 వేల రూపాయలు నష్ట పోతున్నట్టు రైతులు తెలి పారు.పాల మిత్ర పై పాడి రైతులు తిరుగుబాటుకు సిద్ధం అవుతు న్నారని తెలిపారు.ప్రతి బిల్లు సమయంలో పాల మిత్ర తెలియ జేస్తున్న,పై వారు పట్టించుకోవడం లేదంటూ,పాల మిత్ర ఆవేదన చెందారు.పాలు పోయాకుండ పాడిరైతులు వెనుదిరిగారని పాల మిత్ర తెలిపారు.సూపర్ వైసర్ గణేష్ ను వివరణ కోరగా మెషిన్లు అప్పుడప్పుడు ప్రాబ్లం వస్తుంటుందని,కంప్లైంట్ నెంబర్ 1800 3222600కు గాని,18005322600 తెలిపిన,డైరీ నుండి సమస్యను పరిష్కారం కొరకు కృషి చేస్తారని తెలిపారు.సరాసరి మీద రోజుకి 120 లీటర్లు వెళ్లే పాలు గురువారం నాడు 15 లీటర్ల పాలు మాత్రమే వెళ్లిందని పాలమిత్ర చక్కెరల గురవయ్య తెలిపారు.పాడి రైతులకు అందవలసిన సబ్సిడీ దాన,వగైరాలు అందించాలి అన్నారు.

## రైతు భరోసా కేంద్రాలకు ఎన్నికల కోడ్ వర్తించదా..?




ప్రభుత్వ రంగులద్దుకున్న రైతు భరోసా కేంద్రం

**కార్వేటినగరం(మేజర్‌న్యూస్) :** కార్వేటినగరం మండలం ఆలత్తూ రు పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో భవనానికి వైసీపీ రంగులు కనిపిస్తోంది. అయితే ఈ భవనానికి ఎన్నికల కోడ్ వర్తించదా, ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లంఘన కారణంగా సచివాలయం కార్యాలయంలో వైసీ పీ రంగులు మండలంలో చాలా ప్రాంతాల్లో త్రాగునీటి ట్యాంకులు, రైతు భరోసా కేంద్రాలు వైసిపి రంగులతో దర్శనం ఇస్తుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రంగులు మార్పు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కొల్లాగుడి చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు

**కార్వేటినగరం(మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మండలం కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద తమిళనాడు పోలీసులు అటు ఏపీ పోలీసులు వచ్చి పోయే వాహనాలను ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో రావడంతో తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో కొల్లాగుంట ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగం చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్ ప్రాంతాల్లో తమిళనాడు రాష్ట్రానికి చెందిన తిరువల్లూరు జిల్లా పల్లిపట్టు తాలూకా ప్రాంతానికి ఆనుకొని ఉంది దీంతో పక్క రాష్ట్రం నుంచి




వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

## ఒక్క అవకాశం ఇవ్వండి...

# రాయలచెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా : పులివర్తి నాని



రామచంద్రాపురం మేజర్ న్యూస్: ఒక్క అవకాశం ఇస్తే మండలంలో ఉన్న రాయలచెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం సి.కాళేపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ఓటర్లకు వివరించారు. పులివర్తి నాని మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాయలచెరువును అభివృద్ధి చేస్తానని చెప్పాను. ఓటమి చెందడంతో చేయలేక పోయాను. రాయలచెరువును ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతాను. దిగువ, ఎగువ ప్రాంతాల ప్రజలకు అన్యాయం జరగకుండా చూస్తా.. అనుపల్లిలో 150 ఎకరాలు తీసుకుని కెమికల్ ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నారు. తాగునీరు కలుషితమై తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వైజాగ్‌లోని కెమికల్ ఫ్యాక్టరీ లో పేలుడు సంభవించి ఏవిధంగా నష్టం సంభవించిందో అందరికీ తెలిసిందే.. అలా జరగకుండా చూసుకుంటాను. అలాగే తవకోనతో పాటు రాయలచెరువును పర్యాటక కేంద్రంగా తయారు చేస్తానని అన్నారు. రోడ్లు, తాగునీరు , డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రామచంద్రాపురంను అభివృద్ధి పరిచే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే తిరుపతి నుంచి ఆర్సీ పురంకు 150 అడుగుల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళుతానన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, ఉమాపతి నాయుడు, సికె పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రావిరెడ్డి, సురేంద్ర నాయుడు, కానాల ప్రసాద్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, బండి రమణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు జనార్ధన్ చౌదరి, టిడిపి ఎస్సీ నాయకులు చిరంజీవి, హరి రవి ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఆర్వో, కమిషనర్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం ఏఆర్వో, కమిషనర్ నగరపాలక సంస్థ పరిధిలోని 97, 99, 83, 123, 150 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వో ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారుల పేర్లు, హెూదా, ఫోన్ నెంబర్ వంటి వివరాలను నమోదు చేయిస్తున్నారు. స్థానిక ఓటర్ల సౌకర్యార్థం, సులభంగా వివరాలు తెలుసుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రం గోడపై వివరాలను రాయిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ పోలింగ్ కేంద్రం నెంబరు, బిఎల్‌ఓ, సెక్టార్ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఏఆర్వో, ఆర్వో, జిల్లా ఎన్నికల అధికారి వారి పేర్లు, ఫోన్ నెంబర్లను ఖచ్చితంగా రాయాలన్నారు. పై వివరాలను పోలింగ్ కేంద్రంపై నమోదు చేయడాన్ని పరిశీలించారు. నగరపాలక పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇదే తరహాలో పేర్లు, ఫోన్ నెంబర్లను గోడపై స్పష్టంగా రాయించాలన్నారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంఈ లోకేష్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్నదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, తిరుపతికి చెందిన నారాయణరావు రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. శుక్రవారం తిరుమలలోని ఈవో నివాసంలో టీటీడీ ఈవో ఎవి. ధర్మారెడ్డికి దాత డీడీని అందజేశారు.



## మాదక ద్రవ్యాలకు అడ్డా ఆంధ్రప్రదేశ్ : టీడీపీ బీసీ నేత జగన్నాథం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం మాదక ద్రవ్యాలకు అడ్డగా మార్చేసిందని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు జగన్నాథం ఆరోపించారు. బీసీల ను టార్గెట్ చేస్తున్న ప్రభుత్వంపై మండిపడుతూ శుక్రవారం ప్లస్ చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఏపీ సీఎం జగన్ విశాఖను డ్రగ్స్ కు కేంద్రంగా మార్చారని విమర్శించారు. ఈనెల 21న విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడడం పై డ్రగ్స్ కేసుల విషయంలో బీసీలను టార్గెట్ చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం చివరకు మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చేసిందని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ములాలు ఏపీలోనే ఉండడం సిగ్గు చేటని అన్నారు. ఈ అప్రదిష్టను మోస్తున్న తరుణంలో విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ దొరకడం మరింత ఆందోళన కలిగించే విషయమని తెలిపారు. భారీ ఎత్తున మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకోవడం వెనుక ఎవరు ఉన్నారో వెంటనే వెలికి తీయాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో డ్రగ్స్ దొరికినప్పుడు కూడా మూలాలు విజయవాడలోని ఒక ప్రముఖ ట్రేడర్‌దని తేలిందని విమర్శించారు. ఆ సంస్థ వెనుక ఉన్న పెద్దల గురించి కూడా లోతుగా విచారించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ సర్కార్ డ్రగ్స్ రాజధానిగా మార్చిందని స్వయాన ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించడం పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. కేంద్ర నిఘా సంస్థలు డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించేందుకు చేపట్టిన ఆపరేషన్ గరుడను మరింత లోతుగా చేసి రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు చేజర్ల మనోహరాచారి, ఆనంద్ యాదవ్, ఆముదాల తులసీదాస్, శంకరన్, జ్ఞాన శేఖర్, విశ్వనాథం, శ్రీరాములు, రాజయ్య, జ్యోతి కుమార్, బాబురావు పాల్గొన్నారు.

# వైకాపా రూట్ మ్యాప్ సిద్ధం

- ప్రతి బూత్‌లోనూ మెజారిటీ పెరగాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

**కోట, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు మండలంలో వైఎస్ఆర్సిపి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాలులో వైఎస్సార్సీపీ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరీగా మురళీధర్ మాట్లాడుతూనాయకుల,కార్యకర్తలందరి సహాయ సహకారాల వల్లే నాకు ఎమ్మెల్యేసీటువచ్చిందన్నారు. మీరు నా మీదపెట్టుకున్ననమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. మండలంలో అనేకసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండలంలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను నాయకుల సమక్షంలో కరపత్రాల రూపంలో మీ ముందుకు తెచ్చి వాటిని పరిష్కరిస్తానన్నారు. అనంతరం పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పంచాయితీలోని నాయకులు, కార్యకర్తలు బూతుల వారీగా గతంలో వచ్చిన మెజారిటీ కంటే ఈసారి అత్యధికంగా మెజారిటీ ఇచ్చి జగనన్నను మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి ఉప్పల్ ప్రసాద్ గౌడ్ యువ నాయకులు నేదురు మల్లి హరిచంద్ర రెడ్డి,చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, ఉలవకాయల ప్రసాద్, వేమారెడ్డి షనీల్ రెడ్డి, సిద్ధవరం సొసైటీ అధ్యక్షుడు పాదర్తి రాధాకృష్ణారెడ్డి, పలగాటి వంశీ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మాయలో పడి మోసపోయాం...

### మాట ఇస్తున్నాం.. పులివార్తి నాని గెలుపు మా బాధ్యత
### గంగుడుపల్లి గ్రామస్తులు హామీ.. పలువురు టీడీపీలో చేరిక

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాయలో పడి రెండుసార్లు గెలిపిస్తే పత్తా లేకుండా పోయారు చంద్రగిరి మండలం, గంగుండుపల్లి గ్రామస్తులు అన్నారు. శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ గంగుడుపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. యువకులు గజమాలలతో సత్కరించగా మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. వినీల్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. చంద్రగిరిని అభివృద్ధి చేస్తానని రెండవ సారి గెలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 5 ఏళ్లు గడుస్తున్నా పంచాయితీని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరబాట్లు సరిచేసుకుంటామని, ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తలవంచమని స్పష్టం చేశారు. ఈసారి పంచాయితీలో మెజారిటీ తీసుకువస్తామని గ్రామస్తులు పులివర్తి వినీల్ కు మాటిచ్చారు. తన తండ్రి పులివర్తి నానికి ఎలాంటి వ్యాపకాలు లేవని.. పూర్తిగా ప్రజాసేవలలో నిమగ్నమై చంద్రగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కాగా గంగుడుపల్లి పంచాయతీలో వైసిపి నేతలు కామసాని గురువారెడ్డి, పి నారాయణ రెడ్డి (వాల్ నారాయణ), కే ధర్మారెడ్డి వీరితో పాటు మొత్తం 15 కుటుంబాలను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పులివర్తి నాని గెలుపుకు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపి, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరమ్మ పర్యటనను జయప్రదం చేయండి

### : ఎంపీటీసీ ఆరూరు భార్గవి

**చిట్టమూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలి పర్యటనను జయప్రదం చేయాలని చిట్టమూరు రక్త మండలం ఆరూరు ఎంపీటీసీ ఆరూరు భార్గవి ఓ ప్రకటనలో కోరారు. నేడు (శనివారం) ఉదయం 8 గంటలకు నేషనల్ హైవే గూడూరు సమీపంలోని ఏ5 హెూటల్లో మహిళలతో మాటామంతి, చంద్రబాబు అరెస్టును జీర్ణించు కోలేక మృతి చెందిన వాకాడు మండలం తిరుమూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శించనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు. గూడూరు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ అదేశాలతో మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయాలని శ్రీమతి భార్గవి గిరినాయుడు కోరారు.



## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చిన్న వయసులోనే పరాక్రమ తెగువలను చూపి రాజుగా అఖండ భారత దేశాన్ని ఏలిన శాలివాహన చక్రవర్తి జయంతిని శుక్రవారం టిడిపి తిరుపతి పార్లమెంటు శాలివాహన కమిటీ కన్వీనర్ ఆముదాల తులసీదాస్ ఆధ్వర్యంలో మొల్ల విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. శాలివాహన శకంకు నాందిగా నిలిచిన శాలివా హన చక్రవర్తి జయంతి వేడుకలను జరుపుకోవడం కుమ్మరి కులస్తుల అదృష్టంగా భావిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, రెడ్డప్ప, మల్లికార్జున, నరసయ్య, గురవయ్య, వెంకటేష్, గురుస్వామి, అర్జునయ్య, నరేష్ పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం

### టూ టౌన్ సిఐ ఉలసయ్య



సిఐ ఉలశయ్య అధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు వేయడం కోసం వారిలో మనోధైర్యాన్ని నింప డం కోసం సాయుధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించడం జరిగిందని టూ టౌన్ సిఐ ఉలసయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కేంద్ర సాయుధ బలగాలతో రహదారులు, ముఖ్యమైన కాలనీలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగించమని, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలకు ఎలక్షన్ గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని తెలిపారు.

## మృతుని కుటుంబానికి టీడీపీ ఆర్థిక సహాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మర్రిమాగుల కండ్రిగ గ్రామానికి చెందిన రైతు గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, తన అనుచరులతో వెళ్లి శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబాన్ని అధికారులు అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు చాణిక్య ప్రతాప్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, నాందేడు మాజీ సర్పంచ్ విశ్వనాధ్, సురేష్, సృజన పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన యువత



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల దుర్గ సముద్రం పంచాయతీలకు చెందిన పలువురు వైసిపి యువ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆధ్వర్యంలో పంచాయతీ కేంద్రం చారాల నందు ఆ పార్టీ పుంగనూరు నియోజకవర్గ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి (బాబు) తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ యువతకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు రాబోయే ఎన్నికల్లో యువతి యువకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన అన్నారు. చారాల దుర్గ సముద్రం కు చెందిన పృథ్వీ రెడ్డి నరేంద్రరెడ్డి మంజునాథరెడ్డి ఆర్‌వి మనీ చంద్రశేఖర్ రెడ్డి పరమేష్ వారి అనుచరులు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పతిరాజు ఆవుల రామచంద్రయ్య వెంకటరమణ ముని వెంకటప్ప విజయభాస్కర్ రెడ్డి, పంజాని పల్లి బాబు నాయుడు అడివి రమణ పవన్ కుమార్ దాదేపల్లి గనీ వేలూరు సుబ్రహ్మణ్యం బోయకొండ సుబ్బు తెదేపా జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్లోరియస్ మినిస్టరీ చర్చిలో ఉపవాస ప్రార్థనలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ మెరుగ మురళీధర్ కు శుక్రవారం గ్లోరియస్ మినిస్ట్రీ చర్చిలో ఉపవాస ప్రార్థన నిర్వహించారు. శుక్రవారం సేవకులు సంఘస్తులు విశ్వాసులు మేరకు గ్లోరియస్ చర్చికి వచ్చారు. మురళి గెలుపుకు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బొమ్మిడి శ్రీనివాసులు, 24 సోషల్ చైర్మన్ అట్ల శ్రీనివాస్ రెడ్డి. విద్యాసాగర్ కొట్టు అశోక్, ఏఎంసీ చైర్మన్ కొట్టు గోవర్ధన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతికాలను అన్వేషించడానికే అంతర్జాతీయ సదస్సు

### - ఉపకులపతిఆచార్య నాగరాజ రామారావు



**చంద్రగిరి మేజర్‌న్యూస్:** పరిశోధకులు పండితులు పరిశ్రమ నిపుణులకు ఆలోచనలు మార్పిడి చేసుకోవడానికి, అత్యాధునిక సాంకేతికాలను అన్వేషించడానికి, శక్తి నియంత్రణ కంప్యూటింగ్, ఎలక్ట్రానిక్ సిస్టం రంగాలలో ప్రభావంతమైన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడానికి ఒక అమూల్యమైన వేదికగా మారిందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగరాజ రామారావు పేర్కొన్నారు. ఇన్నోవేషన్ అండ్ సొల్యూషన్స్ ఫర్ ది ఫ్యూచర్‌పై 4వ అంతర్జాతీయ సదస్సు మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. మోహన్ బాబు యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సహకారంతో అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు గోవా క్యాంపస్ నుండి డాక్టర్ దీపాంకర్ పాల్, ఎన్ఐటి ట్రిచ్చి నుంచి డాక్టర్ వి శంకర్ నారాయణన్, గుర్గావ్ లోని ఎయుపిటిసి నుండి గోపాల్ హాల్డర్, మోహన్ బాబు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ నాగరాజు రామారావు లతో సహా విశిష్ట వ్యక్తులు పాల్గొని సదస్సు సావనీరును విడుదల చేశారు. సదస్సులో మొదటి రోజు పవర్ ఇన్ టుమారో, ఇన్నోవేషన్ ఇన్ ఎనర్జీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనే పేరుతో ఒక కీలకమైన ప్యానెల్ డిస్కషన్ ప్రధాన వేదికగా నిలిచింది. ప్యానలిస్టులు సుస్థిరం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గ్లోబల్ వార్మింగ్ వంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించారు. 8న రంగంలో వినూతన పరిష్కారాల యొక్క తక్షణ అవసరాన్ని ఎత్తిచూపారు. విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ కే సారధి, డీన్ రీసెర్చ్ ఇన్నోవేషన్ డాక్టర్ శ్రీనివాసులు, డీన్ పండెండ్ రీసెర్చ్ డాక్టర్ ఈశ్వర్ సుంకర, డీనచ ఫర్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ బి.ఎం సతీష్, డిపార్ట్మెంట్ డాక్టర్ ఎంఎస్ సుజాతతో పాటు యూనివర్సిటీ కీలక అధికారులు, డీన్లు, విభాగ అధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సురేష్ బాబు సమన్వయం చేశారు.

## ఉపాధి కల్పనకే అంకుర సంస్థలు ఏర్పాటు

### డాక్టర్ పి వి సత్య గోపాల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపుతూ నూతన ఆవిష్కరణలో చేస్తూ తద్వారా ఉపాధి కల్పనకు అంకుర సంస్థలు ఏర్పాటు చేశామని అగ్రి బిజినెస్ ఇన్స్టిట్యూట్ అధిపతి డాక్టర్ పి వి సత్య గోపాల్ అన్నారు. కళాశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఆవిష్కరణలు చేస్తూ ఉపాధి కల్పన లక్ష్యంగా ఆర్ కే వి వై రఫ్తార్ పథకం ద్వారా నడుపుతున్న ఆంగ్రు అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ పరిశోధన స్థానంలో అగ్రి విజన్ 1.0 అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్రి బిజినెస్ ఇన్స్టిట్యూట్ అధిపతి డాక్టర్ పివి సత్య గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ అధ్యక్షత వహించారు. కళాశాల విద్యార్థులు విద్య పూర్తి తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు వేచి చూడకుండా తమ తమ విన్నూత్నమైన ఆవిష్కరణలతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార భద్రత సాధించడానికి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపి అంకుర సంస్థలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అంకుర సంస్థలలో మేధో సంపత్తి ఆవశ్యకతను డాక్టర్ ఆర్ కల్పనా శాస్త్రి, మేనేజింగ్ డైరెక్టర్, అగ్రి హబ్ ఫౌండేషన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మేనేజ్మెంట్ గురించి ముమ్మడి శ్రీనివాసరెడ్డి, కో ఫౌండర్, ఫ్రెష్ అండ్ సేఫ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, వ్యవసాయ రంగంలో డిజిటల్ అగ్రికల్చర్ ఐటి అండ్ ఐఓటి ప్రాముఖ్యత గురించి అమర్ నాయక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజనీరింగ్, దివం కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు, అంకుర సంస్థల ప్రోత్సాహంలో నాబాటి పాత్ర గురించి సి సునీల్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ చిత్తూరు వారు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అంకుర సంస్థల ఫౌండర్లకు వివరించారు. ఆంగ్రు అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా శిక్షణ ఆర్థిక సహకారాన్ని పూర్తి చేసుకున్న మొదటి, రెండవ బ్యాచ్‌కి చెందిన అంకుర సంస్థలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అతిధులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థినీ విద్యార్థులు, మోహన్ బాబు యూనివర్సిటీకి చెందిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్, ఎస్వీ యూనివర్సిటీకి చెందిన పీజీ, పీహెచ్డీ స్కాలర్స్, ఇంకుబేటర్ ద్వారా లబ్ధి పొందిన అంకుర సంస్థల ఫౌండర్స్ దాదాపు 200 మంది పాల్గొన్నారు.




## రూ.40 వేల విలువజేసే అక్రమ మద్యం స్వాధీనం

### - నలుగురు అరెస్టు : సెబ్ సీఐ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విలాసాల జీవితాలకు అలవాటు పడి, అడ్డదారిలో డబ్బు ఆశతో అక్రమ సంపాదనకు ఆశపడి ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేసే నలుగురు సేల్స్‌మెన్‌లు ఆక్రమంగా మద్యం తరలిస్తూ శుక్రవారం సెబ్ పోలీసులకు పట్టుపడ్డారు. వీరి నుంచి రూ.40 విలువైన ప్రభుత్వ మద్యం, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి రూరల్ సెబ్ పోలీస్ స్టేషన్ సీఐ భీమలింగ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, ఆదేశాలతో జిల్లా సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్రకి అందిన ముందస్తు రహస్య సమాచారం మేరకు తిరుపతి రూరల్ సెబ్ సీఐ భీమలింగ తిరుచానూరు–తనపల్లి రోడ్డు ఐస్ ఫ్యాక్టరీ వద్ద అనుమానస్పదంగా కంటపడ్డ వారిని తనిఖీ చేయగా వారి వద్ద 102 రాయల్ ప్యాలెస్ బాటిలతోపాటు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 40300 ఉంటుందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఇద్దరు సేల్స్ మెన్లు, ఇద్దరు రవాణా దారులు నెల్లూరు యుగంధర్(19), చెంజి సుబ్రహ్మణ్యం(20), బండి అబ్దుల్ రెహమాన్ (23), ఎస్ రాజు (36) తిరుచానూరుకు చెందిన వారిగా గుర్తించారు. అలాగే వీరి నుంచి కొనుగోలు చేసి విక్రయించే సుమతి పరారీలో ఉన్నట్లు తెలిపారు. కేసు చేధనలో కృషి చేసిన తిరుపతి రూరల్ సెబ్ పోలీస్ స్టేషన్ సీఐ భీమలింగ, ఎస్సై అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు రవి, చిరంజీవి, కానిస్టేబుళ్లు అశోక్, మహేష్, మెహతాజ్ లను జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అభినందించారు.



## బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్

### 25న మా అన్నయ్య ప్రారంభం,

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్:** ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్య', ఈ సీరియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య' మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రారంభం కానున్నది.

## ప్రతి ఇంటికీ నవరత్నాలు ఇచ్చాం ఆదరించండి



**సోమల, మేజర్న్యూస్:** జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి నవరత్నాల ద్వారా పథకాలు ఇచ్చామని ఆదరించాలని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు, ఎంపీటీసీ నాగభూషణంరెడ్డి కోరారు. శక్రవారం మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం ప్రారం భించి గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకా లను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి ఇంటికి ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్దిని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, మాజీ ఎంపీటీసీ రంగనాయకులు, మాజీ సర్పంచ్ సుజాత,నేతలు ఉప్పరోళ్ల మణి, చంద్రశేఖర్, నాగేంద్ర రెడ్డి, పాపయ్య, గోపి, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తఇండ్లు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో కొత్త ఇండ్లు గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా పిఇఎస్ వైద్యకళాశాల డాక్టర్స్ డా.శిఖరరెడ్డి, జనరల్ మెడిసిన్, డా కుమార్ తేజ,డా తరుణ్, జనరల్ సర్జరీ,డా అనురాగ్, ఆర్థోడా కృష్ణ ఓబిజి మరియు డా.సుభాష్ మెడికల్ ఆఫీసర్, పి.హెచ్.సి కొత్తఇండ్లు, డాక్టర్స్ చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వీరు ఈ కార్యక్రమంలో 250 మంది రోగులను పరీక్షించి వారి ఆరోగ్య పరిరక్షణపై అవగాహనా కల్పించి మందులను పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర బాబు, కాలేజీ చీఫ్ లైబ్రేరియన్ డా.శరవణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్యమూర్తి, ఎన్ఎస్ఎస్..కోఆర్డినేటర్ మాధవన్ మరియు గంగాధరం, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, చందం పంచాయతీ సర్పంచ్, కుమారస్వామి, తిమ్మరాయ స్వామి గుడి ధర్మకర్త షణ్ముగం, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి గాయాలు



చౌడేపల్లి, మేజర్న్యూస్: మండలంలోని సింగిరి గుంట వద్ద గుర్తుతెలియని వాహనం డీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.మండలం లోని పరికిదొన గ్రామ పంచాయతీ దొనపల్లికి చెందిన దిలీప్(35) విజయవాణి పాఠశాలలో బస్సు డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. అతను విధులు నిర్వహిస్తున్న బస్సు హాల్ట్ సోమల.బస్సు ను సోమలలో హాల్ట్ చేసి తన ద్విచక్ర వాహనంలో తన స్వగ్రామానికి వస్తుండగా సింగిరిగుంట చిన్నడ్యాం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో దిలీప్ కు గాయాలయ్యాయి. ప్రమాదం గుర్తించిన స్థానికులు 108 కు సమాచారం అందించి చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చేర్పించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం మదనపల్లి ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## వైఎస్సార్సీపీ సీనియర్ నేత ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి మృతి



**ఓజిలి మేజర్ న్యూస్:** మండలంలోని కురు గొండ గ్రామానికి వైఎస్సార్సీపీ సీనియర్ నేత, రాజకీయ దురంధరుడు ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కురుగొండలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం ఆయన పార్థీవదేహాన్ని ఉంచుతారు. శనివారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. మండలంలో వైకాపా నేత ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి లేనిలోటు తీరనిదని పలువురు వైకాపా నాయకులు, అభిమానులు తెలిపారు.

## 50 దళిత కుటుంబాలు వైకాపాలో చేరిక



**డక్కిలి మేజర్ న్యూస్ :** డక్కిలి మండలంలోని లింగసముద్రం గ్రామపంచాయతీ కుక్క చాకలపల్లి అరుంధతి వాడికి చెందిన సుమారు 70 కుటుంబాలలో 50 కుటుంబాల వారు శుక్రవారం వెంకటగిరిలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైకాపా కండువా కప్పుకున్నారు. అరుంధతి వాడికి చెందిన వైకాపాలు చేరిన వారు రాంబాబు, వెంకటేశ్వర్లు, జయ, బాలకృష్ణయ్య, రవి, వెంకటయ్య, పుల్లయ్య, పెంచలయ్య, సుబ్బరామయ్య, వెంకట రమణయ్య, సురేష్, చిన్నబ్బయ్య, సీనయ్య, యోగేశ్వరరావు, శివశంకర్ తదితరులు ఉన్నారు, అదేవిధంగా డక్కిలి జేసిఎస్ మండల ఇన్చార్జి చింతల శ్రీనివాస్ రెడ్డి, మాధవ్ నాయుడు, యువజన విభాగం నాయకులు మోహన్,పరంధామయ్య, గోవర్ధన్ నాయుడు, ప్రకాశం నాయుడు, ఘట్టమనేని శ్రీనివాసులు నాయుడు, ఎమ్మెల్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వంట చేస్తూ వినూత్నంగా ఇంటింటి ప్రచారం చేసిన మురళిమోహన్

### వైకాపా ప్రభుత్వ హయాంలో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు

**ఐరాల, మేజర్న్యూస్:** ప్రతి పేదోడికి అండగా నిలుస్తానంటూ వంట చేస్తూ వినూత్నంగా పూతలపట్టు నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం యాదమరి మండలం వరదరాజులపల్లె పంచాయతీలోని చెన్నారెడ్డిపల్లె, బుడిగిపెంట, పిల్లారిపెంట, వరదరాజులపల్లె దళితవాడల్లో మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి మురళిమోహన్ వంట తయారు చేస్తూ తెలుగుదేశం పార్టి 6 గ్యారంటీ పథకాలను ఓటరు మహాశయులకు వివరించారు. వైసీపి హయాంలో ఆకాశంను అంటుతున్న నిత్యావసర సరుకుల ధరల వివరాలను ప్రజలకు మురళిమోహన్ వివరించారు. సైకిల్ గుర్తులు ఓటు వేసి తెలుగుదేశం పార్టిని గెలిపించాలని ఇంటింటికి వెళ్ళి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురాజీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమరనాథ్ నాయుడు, దగ్గుమల్ల సుధాకర్ రావు, జిల్లా కార్యదర్శి హేమగిరి చిట్టి, మండల ఉపాధ్యాక్షులు సుభాష్ నాయుడు, మాజీ ఎంపీపీ రాజమాణిక్యం, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణీ ప్రకాష్, నియోజకవర్గం ఐటిడిపి ప్రధాన కార్యదర్శి ప్రమోద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శివాజీ, తెలుగు యువత అధ్యక్షులు గుణ, యూనిట్ ఇంఛార్జ్ నాగరాజు, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ దినేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రామయ్య, మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు మహబూబ్ భాష, గ్రామ కమిటీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, రైతు అధ్యక్షులు వేణు నాయుడు, సోషల్ మీడియా కో–ఆరినేటర్ శరవణా, సీనియర్ నాయకులు దాము, విజయ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, కాసిరాళ్ళ మాజీ సర్పంచ్ గజేంద్ర, మనోజ్ రాయల్, ఫీటర్, స్థానిక నాయకులు జగదీష్, మోహన్, పూతలపట్టు మండల యూనిట్ ఇంఛార్జ్ చిరంజీవి, బాలజీ, రజనీ, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# చెవిరెడ్డి మోహిత్రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిండి...

### పనపాకంలో ఇంటింటా ప్రచారంలో చెవిరెడ్డి మంజుల

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని చెవిరెడ్డి మంజుల కోరారు.శుక్రవారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో గడ్డంవారిపల్లి, కందులవారిపల్లి,ఇర్విశెట్టివారిపల్లి, గడ్డకింద పల్లి, గ్రామాలలో చెవిరెడ్డి మంజుల మోహిత్ ను గెలిపిచాలని ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆమె కోరారు. మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన గ్రామాలలో ఇంకా ఎక్కువగా అభివృద్ధి జరగతాయని అన్నారు. గ్రామాలలో చిన్న సమస్య వచ్చినా తమ సమస్యగా భావించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టే నాయకులు మీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అని ఆమె అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు,ఆర్వో ప్లాంట్లు,సమావేశ మందిరాలు, రచ్చబండలు, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారని,మన గ్రామం అభివృద్ధి చెందాలంటే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు.రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని చెవిరెడ్డి మంజుల అన్నారు.ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగు పెట్టిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్ లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు.ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్ ను ఆశీర్వదిస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి మంజుల వెంట ప్రతి ఇల్లు తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో జెట్పీటిసి యుగంధర్ రెడ్డి,వైఎస్ యంపిపి వెంకటరత్నం,డివిజన్ పార్టీ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, జూపార్కు డైరెక్టర్ మణియాదవ్,పానేటిచెంగల్రాయులు, వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజ్ఞ 2కె-24లో ఆర్కె విద్యార్థుల ప్రతిభ

### ఆర్కే. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు

**చిత్తూరుఅర్బన్ మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో గల వేము ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాతీయ స్థాయి ప్రజ్ఞ 2కె 24 టెక్నికల్ సింపోసియంలో ఆర్కె డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. వివిధ పోటీలు నిర్వహించగా అందులో బిజినెస్ క్విజ్ నందు ముక్త, సాయి డోలికాలు మొదటి బహుమతి, టెక్నికల్ క్విజ్ నందు తబసుంబేగం, హేమ, సింధు, హర్షితలు మొదటి బహుమతి, రెండవ బహుమతిగా వంశీ, ప్రవీణ్, కిషోర్, అభిషేక్లు గెలుపొందారు. పోస్టర్ ప్రెజంటేషన్లో నిత్య, జ్ఞాన ప్రసన్నలు మొదటి బహుమతి గెలుపొందారు. పై పోటీనందు ఆర్కె డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక ఎంబీఏ, ఎంసీఏ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పోటీ పడి గెలుపొందడం తమకు సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు ఆధునిక నైపుణ్యంతో అభివృద్ధి పెంచుకోవడానికి ఇటువంటి పోటీలు సహాయపడుతాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్ కే విద్యా సంస్థల అధినేత బద్రి నారాయణ అభినందించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వేము కళాశాల కరస్పాడెంట్, ప్రిన్స్పాల్, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




పోటీలలో ప్రథమ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న వేము ఇంజనీరింగ్ విద్యాసంస్థ అధ్యాపక బృందం

# పీఓ ఏపీఓ శిక్షణలో గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలి

- నియోజక వర్గంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలి
- ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి అవగాహన కల్పించాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అధికారులు రెండు రోజులకు ఒకసారి పర్యటించాలి - కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రిసైడింగ్ అధికారులు ఏపీఓ శిక్షణలో గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలని, నియోజక వర్గంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి అవగాహన కల్పించాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అధికారులు రెండు రోజులకు ఒకసారి పర్యటించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని జిల్లాలోని నోడల్ అధికారులతో ఎన్నికల ఈఆర్‌ఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, పంచాయితీ, గ్రామ రెవెన్యూ అధికారుల స్థాయి వరకు ఎన్నికల సన్నద్ధతపై, పీ.ఓ శిక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చే శిక్షణలో ఈసిఐ, సిఈఓ వారు తయారు చేసిన 16 వీడియోలు ఎంతో స్పష్టంగా అవగాహన కల్పించే విధంగా ఉన్నాయని వాటిని శిక్షణలో అధికారులకు చూపించాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది అని, ప్రభుత్వ కార్యాలయ పరిధిలో, ప్రైవేట్ ఆవరణలో, ప్రైవేట్ స్థలాల్లో డీ ఫేస్మెంట్ ఉండరాదని, ప్రజలు ఏదైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన గుర్తిస్తే వాటిని సి - విజిల్ యాప్ నందు టెక్స్ట్, ఆడియో, ఫోటో అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయొచ్చు అనేది ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి అని, 100 నిమిషాల్లోపు సమస్య పరిష్కారం జరగాలని, తెలిపారు. ఈఆర్‌ఓలు వారి నియోజక వర్గ కార్యస్థానంలో 24 సి - విజిల్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, వాహనాల అనుమతులు, ఫ్లాగ్స్, డోర్ టు డోర్ క్యాంపెయిన్‌కు సువిధా యాప్ నందు దరఖాస్తు చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని అనుమతులు సకాలంలో పంపాలని సూచించారు. ఎంసీసీకు చెందిన నివేదికలు ప్రతి రోజు ఉదయం 9.30 లోపు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ కు ముందు మంజూరు అయిన పనులు, వాటి ప్రారంభం అయిన వివరాలను రేపటికల్లా జిల్లా కేంద్రానికి అందాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వారి వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన వారు తప్పక విధులకు హాజరు కావాల్సి ఉంటుందని, కొత్త జిల్లా ఏర్పడిన తరువాత జిల్లాలో జరుగుతున్న మొట్ట మొదటి సాధారణ ఎన్నికలు అని, అందరూ అంకిత భావంతో బాధ్యతగా విధులకు హాజరు కావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల విధులకు హాజరయ్యే వారి సంక్షేమానికి ఒక జిల్లా అధికారిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై యాప్ లో నమోదు సక్రమంగా చేయాలని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా అమలు అయ్యేలా, ఎక్కడైనా సమస్యాత్మకంగా ఉండే అవకాశాలు ఉన్నాయా అని ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలని, ప్రతి వారం రెండు సార్లు డిఎస్పీ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలు ప్రతి నియోజక వర్గంలో, పోలింగ్ కేంద్ర పరిధిలో రెగ్యులర్‌గా నిర్వహించి ఓటర్‌టర్న్ ఔట్ చేయించే దానికి పలు రకాల కార్యక్రమాలు రూపకల్పన చేసి ఓటర్ కు అవగాహన కల్పించాలని అన్నారు. సోషియల్ మీడియా, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూ ట్యూబ్‌లో జిల్లా ఎన్నికల అధికారి వారు ఓటరుకు అవగాహన కల్పించే పలు అంశాలు, వీడియో బైట్‌లు పంపడం జరుగుతోందని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బూత్ లెవెల్ బ్యాగ్స్( బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్) ద్వారా బూత్ లెవెల్ క్యాంపెయిన్ నిర్వహణతో ఎథికల్ ఓటింగ్‌ను ప్రచారం చేయడం జరగాలని, మారథాన్ వాక్ ద్వారా సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు, ఎలెక్టోరల్ లిటరసీ క్లబ్స్ , క్యాంపస్ అంబాసడర్ ల ఏర్పాటు జరగాలని, వారు చైతన్య వంతంగా ఓటర్ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతికూల వార్తలపై నివేదికలు అదే రోజు 12 గంటల లోపు రావాలని కోరారు. ఓటర్ టర్న్ ఔట్ తక్కువ ఉన్న ప్రాంతాల్లో వీడియో వ్యాన్ ద్వారా అవగాహన కల్పించే విధంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, ప్రతి మూడు రోజులకు ఒకసారి ఈఆర్‌ఓ లు, తాసిల్దార్, ఎంపిడిఓ పోలీస్ అధికారులు పర్యటించి ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక పారదర్శక ఎన్నికల నిర్వహణకు భరోసా కల్పించాలని సూచించారు. అసెంబ్లీ నియోజక వర్గంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా యూత్ పోలింగ్ బూత్, మహిళా పోలింగ్ బూత్, పీడబ్ల్యూడి పోలింగ్ బూత్, థీమ్ బేస్డ్ పోలింగ్ బూత్ లు పులికాట్ లేక్, వెంకటగిరి శారీస్, కలంకారీ, ఐజర్/ఐఐటి, శ్రీసిటీ, చంద్రగిరి కోట, శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ పోలింగ్ బూత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసి కట్టుగా కృషి చేసి తిరుపతి కొత్త జిల్లాలో సాధారణ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈఆర్‌ఓ లు జెసి ధ్యానచంద్ర, అదితి సింగ్, డిఆర్‌ఓ పెంచల కిషోర్, నిశాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్రముని, రాంమోహన్, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీతో కలసి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో కేంద్ర సాయుధం బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. తిరుపతి సబ్ డివిజన్, అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో అమెరికన్ బార్, సత్యనారాయణపురం, రాఘవేంద్ర నగర్ మీదుగా రాజీవ్ గాంధీ కాలనీ, జీవకోన, క్రాంతి నగర్, అంబేద్కర్ సర్కిల్, సత్యనారాయణపురం జడ్పీ హైస్కూల్

# ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోండి

## ఎన్నికల్లో ప్రశాంతత కల్పించడమే పోలీసుల ధ్యేయం : డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డి

ప్రాంతాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయుటకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ అమ్మిరెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రతలు, శ్రీనివాసరావు సాయుధ దళం, బిఎస్ఎఫ్ కమాండెంట్ మురళి, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి ఎస్బి, రమణ కుమార్ ట్రాఫిక్, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, సీఐ రామచంద్ర రెడ్డి, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్స్ సంజీవ్, గౌరీ శంకర్ మీనా, అలిపిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



# చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావును నియమిస్తూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకటించారు. బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం చింతగుంపల్లెకి చెందిన దగ్గు మళ్ల ప్రసాదరావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేసి ఐ ఆర్ ఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. 2019లో స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం రాదే కన్స్ట్రక్షన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రాణించాలన్న తన ఆకాంక్షను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు తెలపడంతో చిత్తూరు ఎస్సీ రిజర్వ్ అయిన పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించాలంటే అందుకు రాజకీయం తోడు కావాలని భావించానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు నన్ను కలిచి వేశాయని. కొద్దిరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి బడుగు బలహీన వర్గాల జీవనస్థితిగతులను స్వయంగా అధ్యయనం చేయడం జరిగింది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ ను చరిత్ర పుట్టల్లో నింపి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే శక్తి సామర్థ్యాలు ఒక చంద్రబాబు నాయుడుకే ఉన్నాయని భావించానన్నారు. రాజకీయాలకు వచ్చి ప్రజా సేవ చేయాలన్న నా కోరికను చంద్రబాబు నాయుడు మన్నించి చిత్తూరు ఎస్సీ రిజర్వ్ పార్లమెంట్ స్థానానికి తను అభ్యర్థిగా ప్రకటించారన్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం పై తనకు సంపూర్ణ అవగాహన ఉందని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని తెలిపారు.



## కోడ్ ఉల్లంఘనపై సీవిజిల్‌కు ఫిర్యాదు చేయండి : ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడు ఉల్లంఘనకు పాల్పడితే సీవిజిల్ యాప్‌కు ఫిర్యాదు చేయవచ్చని తిరుపతి ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో డబ్బులు పంపిణి, లిక్కర్, బెదిరింపులు, ఉచిత బహుమతులు, ఆయుధాల ప్రదర్శన, ఫేక్ న్యూస్ అంశాలు, ఫొటోలు, వీడియోలు, వాయిస్ వాయిస్ అంశాల పై సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదుకు పంపవచ్చని తెలిపారు. ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 0877-2256766 ఈ నంబర్‌కి కాల్ చేయవచ్చన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బ్రాహ్మణపట్టులో పశువైద్య శిబిరం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో భాగంగా 6వ రోజు బ్రాహ్మణ పట్టు గ్రామం నందు పశు వైద్య శిభిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశువైద్య సిబ్బంది వారి బృంధం పశు సంరక్షణ వాటి యొక్క ఆరోగ్య ప్రాముఖ్యత మొదలైన అంశాల గురించి చర్చించడం జరిగింది. అనంతరం రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ దేవకి ,డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ శైలజ డాక్టర్ అయ్యప్ప నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు. బ్రాహ్మణ పట్టు గ్రామంలో గమనించిన పంటలు మరియు వాటిని ఆశించే తెగుళ్ళు చీడపీడల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణలో పాటించే చర్యలు వాటి పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు,కళాశాల బృంధం, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెదురుకుప్పం ఎస్సై వీఆర్‌కు బదిలీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు గురువారం రాత్రి చిత్తూరు విఆర్ కు బదిలీ అయినట్లు సమాచారం. వెదురు కుప్పం మండలం మద్రిమాకలు కండ్రిగ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి కారణం వెదురుకుప్పం పోలీసులేనని మృతిని కుటుంబీకులు గురువారం రాత్రి వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహం ఉంచి పోలీసుల వైఖరిని దుయ్యబట్టారు. దీనిపై డిఎస్పి వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ చేరుకుని మృతిని కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు ను రాత్రికి రాత్రి విఆర్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. మరో ఇద్దరు కానిస్టేబుల్ పై విచారణ జరిపించి జిల్లా ఎస్పీకి నివేదికను పంపే పనుల్లో ఉన్నతాధికారులు నిమగ్నమైనట్లు విశ్వసనీయ సమాచారం.

## 27న కాణిపాకం శ్రీ గణనాథుని హుండీ ఆదాయం లెక్కింపు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామి వారి ఆస్థానమండపంలో ఈనెల 27 వతేది బుధవారం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు ఒక ప్రకటన లోతెలిపారు.ఈస్వామివారి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమానికి ఆలయ అధికార్లు,ఆలయ సిబ్బంది సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

## నాగమ్మకు నివాళులు అర్పించిన పులివర్తి వినీల్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగమ్మ మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ నాయకులతో కలిసి నాగమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ చలపతి కుటుంబానికి ఆర్థిక చేయూత



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తు మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కొండూరు చలపతి కుటుంబానికి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర డిజిపి కె వి రాజేంద్ర నాథ్ రెడ్డి అడిషనల్ కార్పస్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చలపతి సతీమణి నళినికి సంబంధిత చెక్కును జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకట్రావు, ఏఒ కిషోర్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నారీ మోగించాలి "ఓటు" భేరి..




**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నారీమణులు ఓటు భేరి మోగించాలని నగరపాలక సంస్థ అధికారులు పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వో ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వార్డు స్థాయిలో మహిళల చేత ఓటు హక్కుపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జానకారపల్లి, గాయత్రి నగర్, మాపాక్షి వార్డు సచివాలయాల పరిధిలో శుక్రవారం మహిళలతో రంగోలి, అవగాహన ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ముఖ్యంగా మహిళలంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య, ఆర్ఐ వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.

# అనుపల్లి పంచాయతీ పరిధిలో చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లెబాట



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీ పరిధిలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముని కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అపూర్వ స్వాగతం పలికారు అనంతరం ధ్యానేష్ రెడ్డి గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు తమ పెద్దనాన్న నియోజకవర్గం ప్రజలకు చేస్తున్న గుర్తు చేశారు రాష్ట్రంలో, చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మా అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి,మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, అనుపల్లి పంచాయితీ మాజీ ఎంపీపీ నాయకులు అత్తూరు దామోదర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వల్లెటీ భాను కుమార్ రెడ్డి,, అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్, (సాంబ యాదవ్)డివిజనల్ అధ్యక్షులు ముచ్చేలి భాస్కర్ రెడ్డి,తాతిరెడ్డి వెంకటరెడ్డి, కానాల శంకర్ రెడ్డి, కానాల మునికృష్ణారెడ్డి, దొరస్వామి రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, కొర్లకుంట రాజశేఖర్ రెడ్డి, గంగిరెడ్డి, అనుపల్లి పంచాయతీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, బోడి రెడ్డి చెంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, బాల మురళి రాయల్, నరహరి రాయల్, యశ్వంత్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అధికారం కోసమే బిజెపి కుట్ర రాజకీయాలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కేంద్రంలో మరోసారి అధికారం కోసం బిజెపి పుట్ట రాజకీయాలకు పాల్పడుతూ ప్రతిపక్షాలను గొంతు నొక్కేందుకు దుర్మార్గంగా వ్యవహరిస్తుందని దీనికి నిదర్శనం ఢిల్లీ సీఎం అరవింద కేజ్రీవాల్ అరెస్ట్, కాంగ్రెస్ పార్టీ ఖాతాల మూసివేత అని ఇండియా కూటమి నేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏ విలేకరుల సమావేశంలో ఇండియా కూటమి నేతలు ఆమ్ ఆద్మీ పార్టీ కల్లూరి బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి పాల్గొని మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఉద్యమ పార్టీగా ఉద్భవించి పదివేల కాలంలోనే జాతీయ పార్టీగా అవతరించి, అవినీతికి అడ్డుకట్ట వేసిందని అలాంటి పార్టీ ముఖ్యమంత్రి తమకు వత్తాసు పలకలేదని కక్ష సాధింపు చర్యతో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం బిజెపి కుట్ర రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ, దేశాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా బిజెపి కుయుక్తా రాజకీయాలు చేస్తోందని, దేశ ప్రజలు బిజెపి చేస్తున్న అరాచకాలను గమనిస్తున్నారన్నారు. జరగబోయే ఎన్నికల్లో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ బారి నుండి దేశాన్ని ప్రజలే రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆప్ నాయకులు రజేష్ రాయల్, జగదీష్ పాల్గొన్నారు.



## నారాయణలో మైక్రోకంట్రోలర్ పై శిక్షణ

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ఇ.సి.ఇ విభాగం లో పాఠ్యప్రణాళికలో భాగంగా నాలుగు రోజుల 'పరిశ్రమ ఓరియంట్ కోర్సు' 'ప్రపంచ ఆర్డినో దినోత్సవం' ని పురస్కరించుకొని స్టూడెంట్స్ కి 'మైక్రోకంట్రోలర్' పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇ.సి.ఇ విభాగం లో ని 'స్వేచ్ఛ లెర్నింగ్ సెంటర్' వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠ్యాంశాలతో పాటు, మైక్రోకంట్రోలర్ ప్రోగ్రామ్ పై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి అయిన విద్యార్థులను,ప్రాంతీయం గా ఉన్న పల్లెటూరులకు వెళ్లి, రైతులను, గృహిణులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని, వాటికి సాంకేతిక పరిష్కారాలను విద్యార్థులే స్వయంగా హార్డ్ వేర్ ప్రోటో టైప్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో నేలలో తేమశాతం, వాయు కాలుష్యం ను గుర్తించె పరికరాలు, జలవనరుల సద్వినియోగం, పారిశ్రామిక వ్యర్థాలను నియత్రించడం, ప్రమదాలు గుర్తించే పరికరాలు, మొదలయినవి విద్యార్థులు స్వయంగా సర్క్యూట్ తయారు చేసిదానినిమైక్రోకంట్రోలర్ తోటి అనుసంధానం చేశారు. వారు రాసిన ప్రోగ్రామ్ కోడ్ ప్రకారం పనిచేస్తుందో లేదో స్వయంగా తెలుసుకొన్నారని ఇ. సి. ఇ విభాగాధిపతి డా పి .శ్రీనివాసులు లియజేశారు. ప్రాజెక్ట్/ ప్రోటో టైప్ /వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించగా, అన్ని విభాగాల విద్యార్థులు సందర్శించి స్ఫూర్తి పొందారు. యంత్రాల పనితీరు చూడటం ద్వారా ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో కలశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ముందుకు సాగాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా శక్తివంతంగా ముందుకు సాగాలని మైధిలి లెఫ్ట్ సైన్స్ డైరెక్టర్ రజిత రెడ్డి అన్నారు. వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ నందు శుక్రవారం నాడు మహిళ సాధికారత అనే అంశంపై జరిగిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి మాట్లాడుతూ మనం చేసే ప్రయత్నంలో విజయం సాధించాలి అంటే స్థితి స్థాపకత అనేది కీలక నైపుణ్యం చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని స్థానాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుమలత, ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ లావణ్య కళాశాల విద్యార్థులు విద్యార్థులు ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం: దామోదర రాజనర్సింహ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో పాటు ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రికి పీసీసీ ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు చిత్తూరు శివ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, కచ్చితంగా బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు.

10 | సూర్య | www.suryaa.com | శనివారం | 23 మార్చి 2024 | CHITTOOR చిత్తూరు

# ఆదిమూలంపై అక్రోషిస్తున్న మదనంబేడు టీడీపీ నాయకులు కార్యకర్తలు

## హెలెన్ నీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలి



**సత్యవేడు, మేజర్ న్యూస్...**వైసీపీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఐదేళ్లు పాటు టిడిపి కార్యకర్తలపై అరాచకాలు దౌర్జన్యాలకు పాల్పడి అక్రమ కేసులతో టిడిపి జెండా పట్టుకున్న ప్రతి ఒక్కరిని హింసించిన ఎమ్మెల్యే ఆదిమూలంకు టిడిపి టికెట్ ఇచ్చి సత్యవేడు కంచుకోటను కూల్చోద్దని ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అధిష్టానానికి విన్నవించారు. సత్యవేడులో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం అభ్యర్థిత్వంపై నిరసన హెూరు కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం సత్యవేడు మండలం మదన ంబేడు గ్రామంలో ఆపార్టీ యువకులు పలువురు, కార్యకర్తలు ఆదిమూలం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మా ట్లాడుతూ వైసీపీ అధికాంలోకి వచ్చిన రోజు నుంచి ఆపార్టీ నాయకుల అరాచకాలు,దౌర్జన్యాలతో అనుని త్యం పోరాడి పార్టీని కాపాడుకున్నా మన్నా రు. ఆది మూలం కనుస న్నలోనే టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదˇయ్యాయని అలాంటి వ్యక్తికి ఈరోజు ఎలా పని చేయాలని ప్రశ్నించారు. తమ గ్రామంలో జాతర సందర్భంగా చోటు చేసుకున్న యువకుల మధ్య చిన్నపాటి గొడవను భూతద్దంలో చూపించి అట్రాసిటీ కేసులు నమోదు చేసి ఎమ్మెల్యే ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని వారు ఆగ్ర హం వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తలు తమ ఇంటికి ఒక ట్రాక్టర్ మట్టి తరలించిన కేసులు నమోదు చేయిం చారని,అదే అధికార పార్టీ నాయకులు మాత్రం చుట్టుప క్కల కొండలు,గుట్టలు ఖాళీ చేస్తుంటే వారిని ప్రోత్సహి ంచిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ కోసం అందర్నీ ఏకతాటిపై నడిపించి,సత్యవేడులో పార్టీకి జవస త్వాలు అందించిన ఇన్చార్జి డాక్టర్ హెలెన్ను కాదని ఆ గూ టి నుంచి ఈ గూటికి వచ్చే చేరిన ఆదిమూలమును అభ్య ర్థిగా ప్రకటించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఆదిమూలం అభ్యర్థిత్వం పట్ల రాష్ట్ర నాయ కత్వం మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కో రారు. అయితే ఆదిమూలంని అభ్యర్థిగా కొనసాగిస్తే సహక రించేది లేదని వారు తేల్చి చెప్పారు. ఈ నిరసనలో టిడిపి మండల నాయకులు పృద్వి,సంతోష్ కుమార్, స్థానిక యువ నాయకులు గురుమూర్తి,తులసి రాజేష్, గురునా థం, మునిశేఖర్,మునస్వా మి,సురేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ వీసీని కలిసిన గ్రంథాలయ సిబ్బంది



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ గ్రంథాలయ మిషన్ ఆధ్వర్యంలో పౌర గ్రంథాలయ ఉద్యోగుల 33వ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శిక్షణ తరగతులు పాల్గొన్న పౌర గ్రంథాలయ ఉద్యోగులు ఎస్వీయు ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుస్తకాల సేకరణ పద్ధతులు ఆధునిక సమాచార వనరులు అంశాలపై చక్కటి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినందుకు విసిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చొరవతో మంత్రిత్వశాఖ ప్రోత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి అత్యాధునిక యుగంలో ప్రతి పుస్తకాన్ని డిజిటలైజ్ చేసి అందరికీ అందుబాటులో వుండేలా చేయడం గ్రంథాలయ ఉద్యోగుల తక్షణ కర్తవ్యమన్నారు. ఈ సమావేశంలో తమిళˇనాడు, మహారాష్ట్ర, తెలంగాణ పౌర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. తమిళనాడు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు రవి, ద్రావిడ విశ్వవిద్యాలయ గ్రంథాలయ అధికారి ఆచార్య దొరస్వామి, యస్వీయూ గ్రంథాలయ అధికారి ఆచార్య సురేంద్ర బాబు పాల్గొన్నారు.

## బోయకొండలో సాంప్రదాయబద్ధంగా రాహుకాల అభిషేక పూజలు



**చౌడేపల్లి(మేజర్ న్యూస్)...** రాష్ట్రం లో రెండవ ప్రముఖ శక్తి క్షేత్రంగా వి రాజిల్లుతున్న శ్రీబోయకొండ గం గమ్మ ఆలయంలో సాంప్రదాయ బ ద్ధంగా రాహుకాల అభిషేకాలు నిర్వ హించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వి.నాగరాజ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయంలో రాహుకాల అభిషేకాలు జరిగాయి . ఈ సందర్భంగా చైర్మన్ నాగరాజ రె డ్డి మాట్లాడుతూ రాహు కాల అభిషేకాలు నిర్వహిస్తే తమకు ఎంతో మేలు జరుగుతు ందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అదేవిధంగా బోయ కొండ గంగమ్మ వారిని దర్శించుకోవడానికి ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని,వారికి సులభ ంగా అమ్మవారి దర్శనం,మెరుగైన సదుపాయాలను కల్పిస్తు న్నామన్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం 200 మంది భక్తులకు అన్నప్రసాదం చేసే కార్యక్రమానికి నాంది పలికామ న్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని,భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో దాతలు భాగస్వాములు అయ్యే అవకాశం కల్పించామని,ఇందుకు విరాళాలు అందజేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి మరియు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన లక్ష కుంకుమార్చన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మూడు రోజులు పాటు నిర్వహించే లక్ష కుంకుమార్చన శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఇందులో మూడు బ్యాచ్లుగా నిర్వహించిన కుంకుమార్చనలో సుమారు 600 మంది పాల్గొని కుంకు మార్చన పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హెూమం నిర్వహించారు. కుంకుమార్చన పాల్గొన్న దంపతులకు అమ్మవారి వెండి లక్ష్మీ డాలర్, జాకెట్ ప్రసాదం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కట్టా గోపి యాదవ్, ధర్మకర్తల మండలి టి వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, యం.హరినాథ్ రెడ్డి, టి. ంమణమ్మ, వి.గీత, యన్.భారతి వి. కృష్ణమ్మ ఆలయ అర్చకులు, సిబ్బంది కార్యనిర్వహణాధికారి కె.మమత పాల్గొన్నారు.



# చంద్రబాబును సత్కరించిన టిడిపి నేతలు







**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును తిరుపతికి చెందిన టిడిపి నేతలు మర్యాద కొరకును కలిసి ఘనంగా సత్కరించారు. శుక్రవారం పెంచలకోన శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం విచ్చేసిన చంద్రబాబుకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం వేరువేరుగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతి టిడిపి నాయకులతో ఆప్యాయంగా చంద్రబాబు పలకరించి రానున్నది మన ప్రభుత్వమే ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

# సత్యవేడులో హెలెన్ కు టికెట్ ఇవ్వండి

## గెలిపించి కానుకగా ఇస్తాం చంద్రబాబుకు టిడిపి నేతలు విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తూ తమను నడిపిస్తున్న హెలిన్ కు సత్తివేడు నియోజకవర్గ సీటు ఇస్తే.. అత్యధిక మెజారిటీతో గెలిపించి మీకు కానుగగా ఇస్తామనిచంద్రబాబుకు కానుకగా ఇస్తామని టిడిపి యూత్ వింగ్ ఉపాధ్యక్షులు కె.తిరుపతి స్పష్టం చేశా రు. నాగలాపురం, నారాయణ మనం సత్యవేడు మండలాలకు చెందిన టిడిపి నేతలు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జులు శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్ మాట్లా డారు. సత్యవేడు నియోజ కవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ పరిస్థితి పూర్తిగా దిగజారిన పరిస్థితుల నుండి నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చిన హెలెన్ కు ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధినేత చంద్రబాబు అవకాశం కల్పించాలని, లేకుంటే నాయకులుగా మేము పనిచేస్తాము కానీ ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. హెలెన్ ను సత్యవేడు అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటిస్తే ఎమ్మెల్యేగా తాము గెలిపించి గిఫ్ట్ గా 30 నుంచి 40 వేల ఓట్ల మెజారిటీతో పార్టీకి అందిస్తామన్నారు. సత్యవేడు అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం ఒకసారి ఆలోచించి హెలెన్ కు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, దేవా, మునివేల్, మహేష్, చామరాజ్ పాల్గొన్నారు.

## కేజ్రీవాల్ అరెస్టుకు ఆప్ నేతలు నిరసన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కు వ్యతిరేకంగా విజయవాడలో అపార్టీ నేతలు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆప్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మీరు గట్టు నరేష్ మాట్లాడుతూ కేజ్రీవాల్ ను ఎదుర్కోలేక అక్రమ కేసులు నేపంతో అరెస్ట్ లు చేస్తూ ప్రజాస్వామ్యం ను కూని చేస్తున్నారని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తక్షణమే బేశరతుగా కేజ్రీవాల్ ను విడుదల చేయాలని లేని పక్షంలో తిరుపతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆప్ నేతలు సుళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి పట్టపు రవి, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి ఈ.శ్రావణ కుమార్, జి.రాజేంద్ర ,వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి యం.బి.రాజు పాల్గొన్నారు.

## కల్యాణం కమనీయం...



సోమల,మేజర్ న్యూస్: మండలంలోని ఆవులపల్లె గ్రామంలో వెలి సిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించి పునీతుల య్యారు. అనంతరం గరుడ వాహనంపై స్వామి వారు పురవీధుల్లో విహరించారు. ఉభయదారు లుగా పెద్దుప్పరపల్లె, అన్నెమ్మగారిపల్లె, ఆవులపల్లె పంచాయతీల బలిజ సంఘం సభ్యులు వ్యవహరిం చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. టీటీడీ అధికారులు,అర్చకులు గోపి స్వామి తదితరులు పాల్గొన్నారు.